ఐఐటీ మెయిన్స్‌లో ప్రతిభ

కోటపల్లి, ఫిబ్రవరి 17 : కోటపల్లి మండలం సూపాక గ్రామానికి చెందిన మల్లక్క-సమ్మయ్య కుమారుడైన విజయ్ ముత్యంగారి విజయ్ ఐఐటీ మెయిన్స్ ఫలితాల్లో 98.9 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విజయ్‌ని నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

అసెంబ్లీలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

చెన్నూర్, ఫిబ్రవరి 17: హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాత్రమే ఏర్పాటు చేయాలని పలువురు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చెన్నూర్‌లో శనివారం తహసీల్దార్ మల్లికార్జున్‌కు వారు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు జోడు శంకర్, జగన్నాథులు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, ఆరీఫ్ తదితరులున్నారు.

రవాణా శాఖలో బదిలీలు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 17: మంచిర్యాల జిల్లాలో రవాణ శాఖ అధికారులు బదిలీ అయ్యారు. జిల్లా రవాణ శాఖ అధికారి లెక్కల కిష్టయ్య హైదరాబాద్‌లోని మలక్‌పేటకు, ఎంవీఐలు గుర్రపు వివేకానందరెడ్డి నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌కు, రాహుల్ నిజామాబాద్‌కు, యోగేశ్వర్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి, ఏఎంవీఐలు కుమ్మ శ్రీనివాస్, కామారెడ్డి, శ్రీకాంత్ నిజామాబాద్ జిల్లా సాలూర్, ఎన్. ప్రశాంతి ఆదిలాబాద్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎంవీఐలు టీ.సంతోష్ ఆసిఫాబాద్, కిశోర్ చందన్ సిరిసిల్ల, రంజిత్ రెడ్డి కోరుట్ల, ఏఎంవీఐ ఖాసీం జగిత్యాల నుంచి మంచిర్యాలకు వస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న వారికి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

CHANGE OF NAME

★I, MAHABOOB ALI MD, S/o. GOUSE ALI MOHAMMAD (Old name) R/o H.No. 12-53/1, Mastan Guda, Luxettipet, Mandal: Luxettipet, Dist: Mancherial, I have changed my name as MEHBOOB ALI SHERALI S/O GOUSE ALI MOHAMMAD (New Name).
NTK-311101

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


మంచిర్యాల టౌన్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

బెల్లంపల్లి రూరల్ : మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు కేక్ తినిపిస్తున్న నాయకులు

చెన్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్ రూరల్ : కిష్టంపేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

భీమారం : సంబురాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేక్‌లు కోసి.. పండ్లు పంచి..

- ఘనంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మంచిర్యాలక జిల్లాలో అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసంలో కేసీఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ 10 ఏళ్లు ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు గాదెసత్యం, అంకం నరేశ్, బీఆర్ఎస్ నాయకులు గోగుల రవీందర్‌రెడ్డి, తోట తిరుపతి, చంద్రశేఖర్ హండే, శ్రీపతివాసు, జూపాక సుధీర్, ఎర్రం తిరుపతి, పల్ల రాజన్న, మల్లేశ్, ప్రవీణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఫిబ్రవరి 17 : పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్‌కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ వాజిద్, నాయకులు అట్టే సత్యనారాయణ రెడ్డి, దామెర కిరణ్ ఏడు మండలాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 17: బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ గొమాస శ్రీనివాస్,ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావ్, బెల్లంపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణగౌడ్, వేమనపల్లి బీఆర్ఎస్ నాయకులు కోలి వేణుమాధవ్, బెల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎం.రాజశేఖర్, బెల్లంపల్లి బీఆర్ఎస్ నాయకులు నూనేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఫిబ్రవరి 17 : పారుపల్లిలోని కాళభైరవ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిపన బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, నాయకులు గడల చంద్రయ్య, తనుగుల రాజలింగు, నామని రమేశ్, గజ్జల చంద్రు, పడాల శ్రీనివాస్, పూరెళ్ల మహేశ్, రాళ్లబండి రాజేశ్, ఆసంపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్, ఫిబ్రవరి 17: చెన్నూర్‌లో జగన్నాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, జగన్నాథుల శ్రీనివాస్, కమ్మల శ్రీనివాస్, జోడు శంకర్, దోమకొండ అనిల్, కో-ఆప్షన్ సభ్యులు కేవీఎం శ్రీనివాస్, అయూబ్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్ రెడ్డి, కొండపర్తి వెంకటరాజం, ఆరీఫ్, కోమటిపల్లి రమేశ్, కుందారపు రవీందర్, లాపాక నారాయణ, నెన్నెల భీమయ్య, అశోక్, సంపత్, ముత్యాల సత్యవతి, బోగె భారతి, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 17: మండలంలో కిష్టంపేటలో పల్లె ప్రకృతి వనంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్, నాయకులు అయిత సురేశ్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమారం, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు ఆత్కూరి రాము, జలంపల్లి సమ్మయ్య, తగరం వెంకటస్వామి, వేముల శ్రీకాంత్ గౌడ్, భూక్యా రాజ్ కుమార్ నాయక్, జలంపల్లి తిరుపతి, బబ్లూ, మాజీ సర్పంచ్‌లు గద్దె రాంరెడ్డి, పురుషోత్తం, సంతోషం భాస్కర్ రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, ఫిబ్రవరి 17 : తాండూర్ ఐబీ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, పార్టీ అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, ఎంపీటీసీ మొగిలి శంకర్, నాయకులు మద్దికుంట రాంచందర్, కంపెల చిన్నయ్య, మాస వెంకటస్వామి, మామిడాల రాజేశం, ఎండీ గౌస్, ఎండీ జావేద్, అడ్వాల సత్యనారాయణ, జాడి పోశం, అబుసాదు, మాసాడి సత్యనారాయణ, రేపాక రమేశ్, గాజుల శ్రీనివాస్, ఎస్‌కే హనీఫ్, మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల, ఫిబ్రవరి 17: నెన్నెల మండలంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పంజాల సాగర్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు మల్లేశ్, నారాయణ, తిరుపతి, శ్రీనివాస్, ప్రవీణ్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

హాజీపూర్, ఫిబ్రవరి 17 : హాజీపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మొగిళి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, పెద్దపేట ఎంపీటీసీ జాడి వెంకటేశ్, జడ్పీ కో-ఆప్షన్ నయీం పాషా, మాజీ సర్పంచ్‌లు కొట్టె మహేందర్, జాడి సత్యం, నాయకులు వోలపు రమేశ్, తిరుమల్, వంశీ, సామల బుచ్చయ్య, మట్టపల్లి సత్యనారాయణరావు, బేర పోచయ్య, సోగాల కిష్టయ్య, బొడ్డు రవి తదితరులు పాల్గొన్నారు.

జన్నారం, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పీహెచ్‌సీ రోగులకు పండ్లను పంచిపెట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, మున్వర్‌అలీఖాన్, ఫజల్ ఖాన్, కేపీ నర్సింహులు, వైస్ ఎంపీపీ సుతారి వినయ్‌కుమార్, జాడి గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి, జంగ రవి తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఫిబ్రవరి17: దండేపల్లిలో నిర్వహించిన వేడుకల్లో పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అక్కల రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చుంచు శ్రీనివాస్, బండారి వెంకటేశ్, మాజీ ఎంపీపీ బండారి మల్లేశ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

మందమర్రి, ఫిబ్రవరి 17: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలకు మందమర్రికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బీఆర్ఎస్ రామకృష్ణాపూర్ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, నాయకుడు కనకం రవీందర్ ఉన్నారు.

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17: రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్‌గౌడ్, నాయకుడు డాక్టర్ రాజారమేశ్ బాబు, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పారిపెల్లి తిరుపతి, పోగుల మల్లయ్య, అలుగుల శ్రీలత సత్తయ్య, రేవెల్లి ఓదెలు, జిలకర మహేశ్, గడ్డం సంపత్,గడ్డం విజయలక్ష్మి రాజు, నాయకులు గోపతి రాజయ్య, మూర్తి, జే. కుమార్, గాజుల చంద్రకిరణ్, సాంబారు శేఖర్, రామిడి లక్ష్మీకాంత్ తదితరులున్నారు.


శ్రీరాంపూర్ : మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు కేక్ తినిపిస్తున్న టీబీజీకేఎస్ మాజీ ఏరియా చర్చల ప్రతినిధి పీ లక్ష్మణ్

కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకే నియామాక పత్రాలకు కాంగెస్ ఇస్తున్నది..

-మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17:తెలంగాణ సాధించిన కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, కల్పించిన ఉద్యోగాలను కాంగ్రెస్ చేసినట్లుగా చెప్పుకుంటుందని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆరోపించారు. నస్పూర్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, టీబీజీకేఎస్ ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, కౌన్సిలర్లు వంగ తిరుపతి, హైమద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, రవీందర్, వెంకటేశం, కాటం రాజు, గర్సె రామస్వామి, బీమయ్య, చల్ల విక్రం, దగ్గుల మధు, గుంట జగ్గయ్య, రఫీఖ్‌ఖాన్ పాల్గొన్నారు.

నెన్నెల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోటపల్లి : పారుపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

జన్నారం : కట్‌చేసి పంచిపెడుతున్న బీఆర్ఎస్‌నాయకులు

దండేపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హాజీపూర్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, నాయకులు


తాండూర్ : ఐబీ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ బీ రాహుల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

దండేపల్లి(లక్షెట్టిపేట), ఫిబ్రవరి 17: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, ప్రయత్నం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బీ రాహుల్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. రానున్న నెల రోజులు విద్యార్థులకు చాలా కీలకమని, ప్రణాళికతో సిద్ధమై వంద శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలంటే భయం వద్దని, నిరాశ చెందకుండా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. డీఎల్పీవో ధర్మారాణి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీడీవో విజయప్రసాద్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గంగన్న, విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సత్యనారాయణమూర్తి, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, డీసీ ఈబీ అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి, సైకాలజిస్ట్ మహిపాల్, సిబ్బంది ఉన్నారు. జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రణాళికతో చదివితేనే ఉత్తమ ఫలితాలు : డీఐఈవో శైలజ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 17 : విద్యార్థులు క్రమ శిక్షణతో ప్రణాళిక ఏర్పాటు చేసుకొని చదివి మంచి ర్యాంకులు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి శైలజ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ డేకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వాగ్దేవి, ఎస్ఆర్ఆర్ కళాశాలల చైర్మన్ పెట్టం మల్ల య్య, కళాశాల కరస్పాండెంట్ మారయ్య, ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీఖర్, రాజు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు కృష్ణారెడ్డి, ఉపేందర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల విక్రయం, రవాణాపై ప్రత్యేక నిఘా

కన్నెపల్లి, ఫిబ్రవరి 17 : నకిలీ విత్తనాల విక్రయం, రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం భీమిని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెం తాండూర్ సీఐ శ్రీనివాసరావు, బెల్లంపల్లి రూరల్ సీఐ అప్జలొద్దీన్, భీమిని, నెన్నెల ఎస్ఐలు ప్రశాంత్, శ్యాంపటేల్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల, భీమిని పోలీస్ స్టేషన్లలో..

నెన్నెల, ఫిబ్రవరి 17 : నెన్నెల, భీమిని పోలీస్ స్టేషన్‌లను ఏసీపీ రవి కుమార్ సందర్శించారు. రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నకిలీ విత్తనాల విక్రయాలు అరికట్టాలని ఆదేశించారు. ఆయన వెంటన తాండూరు సీఐ శ్రీనివాస రావు, బెల్లంపల్లి రూరల్ సీఐ అప్జలోద్దీన్, నెన్నెల ఎస్ఐ శ్యామ్‌పటేల్, భీమిని ఎస్ఐ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురి బైండోవర్

కన్నెపల్లి, ఫిబ్రవరి 17 : కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన దర్వాజల తిరుపతి, పడాల డొన్నగౌడ్, టకేరా సంతోష్, బోరిగామ వెంకటేశ్, కొండగొర్ల వెంకటి, కొండగొర్ల రాజన్నలను శనివారం కన్నెపల్లి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

లీవులో ఉండగానే బదిలీ

- అయినా 9 బిల్డింగ్‌ల నిర్మాణానికి ఆమోదం
- నస్పూర్ మున్సిపల్ గత కమిషనర్‌పై అమ్ ఆద్మీ పార్టీ ఆరోపణలు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17: ఈ నెల 14 వరకు మెడికల్ లీవులో ఉండగానే బదిలీ అయిన నస్పూర్ మున్సిపాలిటీ కమిషనర్ రమేశ్, రాత్రికి రాత్రే పలు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు అమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నయీం పాషా ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెందిన 9 బిల్డింగ్‌లకు ఈ నెల 14న అర్ధరాత్రి అనుమతులు మంజూరు చేశారని పేర్కొన్నారు. లీవులో ఉండగానే సిద్దిపేటకు బదిలీ అయిన కమిషనర్, ఈ నెల 13లోగా అక్కడ విధుల్లో చేరాల్సి ఉందని తెలిపారు. ఎలాంటి అధికారం లేకుండా ఈ నెల 14న అర్ధరాత్రి అనుమతులు జారీ చేయడం వెనుక, పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుంటాయని ఆరోపించారు. ఆ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతరకు పూర్తి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 16: జిల్లాలో ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లను డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఏసీపీ ఆర్.ప్రకాశ్, మంచిర్యాల తహసీల్దార్ కే రమేశ్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు తాగునీరు, బారికేడ్లు, వలంటీర్ల నియామకం, బందోబస్తు, దుకాణాల ఏర్పాటు, తదితర ఏర్పాట్లపై సూచనలు చేశారు. గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా చూడాలని, పారిశుధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు పాల్గొన్నారు.

దండేపల్లి ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 17: అధికార దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై దండేపల్లి ఎస్ఐ కల్యాణం నరేశ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు కాళేశ్వరం జోన్ ఇన్‌చార్జి డాక్టర్ తరుణ్ జోషి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు రోజుల క్రితం నరేశ్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నుంచి దండేపల్లికి బదిలీ అయ్యారు. కొందరు స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై చర్యలు తీసుకున్నారు.

సింగరేణి

గనులపై కేసీఆర్ జన్మదిన వేడుకలు

కాసిపేట 2 గనిపై కేక్ కట్ చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

కాసిపేట, ఫిబ్రవరి 17 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గనిపై వేడుకల్లో టీబీజీకేఎస్ నాయకుడు ప్రతాప్ సారంగపాణి, టీబీజీకేఎస్ నాయకులు ప్రతాప్ సారంగపాణి, గోమాస శ్రీనివాస్, పోషన్న, శివ, మనోహర్, కారుకూరి వెంకటేశ్, నరేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాపూర్‌లో..

దేవాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవాపూర్‌లో ఓసీసీ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఓరియంట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, వడ్లూరి మల్లేశ్, కైలాస్, మచ్చ అశోక్, అనిల్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి, ఫిబ్రవరి 17: పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద కేక్‌క